## విద్యా వ్యాపారాన్ని అరికట్టండి



సమావేశంలో మాట్లాడుతున్న తిరుమలగిరి అశోక్

మిర్యాలగూడ, జూన్ 13: మిర్యాలగూడలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని బీసీ యువజన సఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని బీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పుట్టగొడుగుల్లో పుట్టుకొచ్చిన ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నా ప్రభుత్వం కట్టడి చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో దాసరాజు జయరాజు, సిద్ధం రాజు, నాయిని భాస్కర్, అంజిగౌడ్, గంగాధర్, ఉపేందర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## 20 వరకు రైతు భరోసా దరఖాస్తులు



చండూరు,జూన్ 13: ఈ నెల 20వ తేదీ వరకు రైతు భరోసా దరఖాస్తులు అందజేయాలని మండల వ్యవసాయ అధికారి చంద్రిక అన్నారు. 2025లో కొత్తగా పట్టాలు పొందిన రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పట్టా పాసుబుక్, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ ందజేయాలన్నారు.

# వాణిజ్య పంటలు సాగు చేయాలి

### రైతులకు సూచించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



అంజీర తోటను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

తిప్పర్తి,జూన్13: రైతులు ఉద్యాన, వాణిజ్య పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. మండలంలోని అంతయ్యగూడెంలో రైతు కమాలాకర్‌రెడ్డి సాగు చేస్తున్న అంజీర తోటను శుక్రవారం ఆమె పరిశీలించారు. 'అంజీర ఎన్ని ఎకరాలలో సాగు చేస్తున్నారు. పండిన పంటను ఎక్కడ అమ్ముతున్నారు. మార్కెట్, నీటి సౌకర్యం ఉందా? పామ్ పాండు నిర్మించుకున్నారా?' తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. తొమ్మిది ఎకరాలలో అంజీర సాగు చేశామని, ఈ పంట 15 నెలల్లో వస్తుందని రైతు తెలిపారు. ఎకరాకు రూ.రెండు లక్షల పెట్టుబడి ఖర్చు అవుతుందని, నాలుగు టన్నుల దిగుబడి వస్తుందని, రూ.1.20 లక్షల వరకు లాభం వస్తుందని, స్థానిక మార్కెట్‌తో పాటు చెన్నై, బెంగుళూరు వంటి పట్టణాలకు సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక మహిళా సంఘాల సహకారంతో రైతు ఉత్పత్తి కేంద్రాన్ని స్థాపించి దాని ద్వారా మార్కెటింగ్‌కు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫ్యాకింగ్ హౌజ్‌కు ఆర్థిక సహాయం అందించడానికి పరిశీలించాలని ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డిని ఆదేశించారు. కమలాకర్ రెడ్డి సుగుణమ్మ దంపతులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్‌రెడ్డి, తహసీల్దార్ పరశురాం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య: ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

మిర్యాలగూడ, జూన్ 13: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందుతుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని షాబునగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంను అందించారు. అదేవిధంగా మాజీ కౌన్సిలర్ బంటు లక్ష్మీనారాయణ సహకారంతో 50మీటర్ల ప్రహారీ గోడ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం పాఠశాలలో చిన్నారులచే అక్షరభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని, పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి కృషి చేయాలన్నారు. పాఠశాలల్లో ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, పౌష్టికాహారం అందించడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల నడుమ విద్యను అందిస్తున్నందున తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో లావూరి బాలు, ప్రధానోపాధ్యాయులు వీరయ్య, మంగమ్మ, హరి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో బోధన



మునుగోడులో అక్షరాభ్యాసాన్ని చేయిస్తున్న డీఈవో, ఎంఈవో, టీచర్లు

మునుగోడు,జూన్13: ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ బడుల్లో బోధిస్తున్నామని డీఈఓ భిక్షపతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం సుంకరి భిక్షంగౌడ్ విద్యార్థులకు సామూహిక అక్షరాభాస్యం చేయించారు. ఎంఈవో తలమల్ల మల్లేశం, హెచ్‌ఎం అంజయ్య, ఉపాధ్యాయులు అన్నపురెడ్డి, జిట్టగోని చంద్రమౌళి, ఐతగోని సతీశ్, విద్యా కమిటీ చైర్మన్ ఎండీ సాహెద పాల్గొన్నారు.

**వల్లభాపురంలో సామూహిక అక్షరాభ్యాసం**

నకిరేకల్, జూన్ 13 : బడిబాటలో భాగంగా శుక్రవారం వల్లభాపురం ఎంపీపీఎస్‌లో ఒకటో తరగతి విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ఎంఈవో మేక నాగయ్య, హెచ్‌ఎం జగతి, ఉపాధ్యాయులు సయ్యద్, సైదులు, అమృత పాల్గొన్నారు.

**అల్వాలలో అక్షరాభ్యాసం**

తిరుమలగిరి(సాగర్), జూన్ 13: మండలంలోని అల్వాలలో శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. మాజీ సర్పంచ్ పెంకీస్ పాపిరెడ్డి చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సబావత్ సైదానాయక్, హెచ్‌ఎం బానోతు సక్రునాక్, ఉపాధ్యాయులు తిరుమల్‌రెడ్డి, అశోక్‌కుమార్, రామాంజరెడ్డి, జానిపాషా, కృష్ణమూర్తి, భవాని, లావణ్య, వెంకటమ్మ పాల్గొన్నారు.

**వెల్మగూడెంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం**

పెద్దవూర, జూన్ 13: బడిబాటలో భాగంగా వెల్మగూడెం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఎంఈవో తరి రాము చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో గెజిటెడ్ హెచ్‌ఎం శ్రీనివాసులు, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం మన్నెం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ఎండి రహీం, నామిరెడ్డి ప్రశాంతి, ఉప్పునూతల వెంకయ్య, అంగన్‌వాడీ టీచర్ పుష్పలత పాల్గొన్నారు.



వల్లభాపురంలో అక్షరభ్యాసం చేయిస్తున్న ఎంఈవో నాగయ్య

**ప్రాథమిక పాఠశాలలో..**

మునుగోడు జూన్ 13 : మునుగోడు ప్రాథమిక పాఠశాలలో బడిబాటలో భాగంగా శుక్రవారం విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. జిల్లా విద్యాధికారి భిక్షపతి, ఎంఈవో తలమల్ల మల్లేశం మాట్లాడుతూ అందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. హెచ్‌ఎం సుంకరి భిక్షం గౌడ్, జిల్లా పరిషత్ పాఠశాల హెచ్‌ఎం అంజయ్య, ఉపాధ్యాయులు అన్నపురెడ్డి, సతీశ్, చంద్రమౌళి, విద్యా కమిటీ చైర్మెన్ ఎండి సాహేద పాల్గొన్నారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య**

వేములపల్లి, జూన్ 13: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందచేస్తున్నామని ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ అన్నారు. శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆమనగల్లు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సామూహిక అక్షరభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు.

**మాటూరులో సామూహిక అక్షరభ్యాసం**

త్రిపురారం, జూన్ 13: మండలంలోని మాటూరు యుపీఎస్‌లో బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎంఈవో రవి చిన్నారులకు సామూహిక అక్షరభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాం అందజేశారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీదేవి, హెచ్‌ఎం వాసు పాల్గొన్నారు.

## రక్తదానం.. ప్రాణదానం

రామగిరి, జూన్ 13: ఆపదలో ఉన్న వ్యక్తులకు రక్తదానం చేయడంతో వారి ప్రాణాలు కాపాడిన వారవుతారని ఎంజీయూ వీసీ ప్రొ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ సూచించారు. ఎంజీయూ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఆరోగ్యవంతమైన వ్యక్తి మూడు నెలలకోసారి రక్తదానం చేయవచ్చన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ అల్వాల రవి, ప్రిన్సిపాల్ ప్రేమ్‌సాగర్, అసిస్టెంట్ ప్రొ తిరుమల, రూప, వలంటీర్లు పాల్గొన్నారు.

## నిరుద్యోగ గర్జన పోస్టర్ ఆవిష్కరణ

రామగిరి, జూన్ 13: కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్స్ ఇవ్వకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగటం ఆడుతోందని నిరుద్యోగుల సారథి అశోక్ అన్నారు. ఈ నెల 20న నల్లగొండలో నిర్వహించే నిరుద్యోగ గర్జన పోస్టర్‌ను శుక్రవారం జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థలో నిరుద్యోగులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తక్షణమే ప్రభుత్వం జాబ్ కాలెండర్ ప్రకారం నోటిఫికేషన్స్ జారీ చేసి ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు.

## ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ ఎన్నిక



అధ్యక్షుడు ఆంజనేయులుతో నాయకులు

మాల్,జూన్ 13: ఆర్యవైశ్య సంఘం మండల కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. చింతపల్లి మండల పరిధిలోని మాల్‌లో గల ఊరే యాదయ్య గార్డెన్‌లో సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ్య, ఆర్యవైశ్య సంఘం మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వూరె లక్ష్మణ్, జిల్లా అధ్యక్షుడు తేలుకుంట్ల చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ కొండూరి భవాని పవన్‌కుమార్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షుడిగా వందనపు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా ఊరే సురేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం మహాసభ రాజకీయ కమిటీ చైర్మన్ ముచ్చర్ల యాదగిరి, నాయకులు లక్ష్మీశెట్టి, శ్రీనివాస్, కొక్కొండ ఆరుణ్, కొరివి యాదగిరి పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు పెంచాలి

### మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు పల్లా దేవేందర్‌రెడ్డి

రామగిరి నల్లగొండ జూన్ 13: పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు పెంచాలని మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు పల్లా దేవేందర్‌రెడ్డి కోరారు. శుక్రవారం మిషన్ భగీరథ ఎస్ ఈ నాగేశ్వర్ రావుకు వినతిప్రతం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు తాగు నీరందించే కార్మికులకు ప్రతి నెలా వేతనాలు సక్రమంగా రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్మికులకు వెంటనే వేతనాలు పెంచాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు కేఎస్ రెడ్డి, మిషన్ భగీరద కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎండీ జానీ, సైదులు, సత్యనారాయణ, రామకృష్ణ, మహేశ్, రాజు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్ బ్యాగ్ అందజేత



చిట్యాల, జూన్ 13 : ఆర్టీసీ బస్సులో పోగొట్టుకున్న హ్యాండ్ బ్యాగ్‌ను శుక్రవారం ప్రయాణీకులకు అందజేసి తన నిజాయితీని నిరూపించుకున్నాడు కండక్టర్ జంగయ్య. నార్కట్‌పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నల్లగొండ నుంచి భువనగిరికి వెళ్తోంది. యల్లారెడ్డి గూడెం నుంచి చిట్యాలకు వస్తున్న ప్రయాణీకులు హ్యాండ్ బ్యాగ్ మర్చిపోయి బస్సు దిగి వెళ్లింది. తన బ్యాగ్ విషయాన్ని ప్రయాణీకురాలు బస్టాండ్ ఆవరణలోని కార్గో నిర్వాహకుడు దశరథకు వివరించారు. అతను వెంటనే కండక్టర్ జంగయ్యకు ఫోన్ చేసి చెప్పారు. వెంటనే జంగయ్య బస్సులో హ్యాండ్ బ్యాగ్‌ను వెతికి ప్రయాణీకులకు అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**PLOT FOR SALE**
★ సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

**SSC MEMO పోయినది**
★ చిలుముల త్రివేణి, D/o. చిలుముల క్రిష్ణయ్య, R/o. H.No. 5-48/3, లక్ష్మీపురం (గ్రా), తిప్పర్తి (మం), నల్లగొండ జిల్లా. నా యొక్క ఒరిజినల్ SSC MEMO (Reg.No: 1829100762) పోయినది. దొరికిన వారు సం|| 7675013207

**FOR SALE**
★ సూర్యాపేట పాత మెయిన్ రోడ్డులో 600 చ||గజాల నాగేంద్ర కిరాణం, శ్రీనివాసు అపరాల షాపు వెనుక Sale / Development చేయుటకు గలదు. సంప్ర : 9848948440

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, (గ్రా) చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777625, 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | చౌటుప్పల్ : 9182777638

# రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారం

### ఆర్డీవో రమణారెడ్డి




రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో రమణారెడ్డి

గుర్రంపోడ్,జూన్ 13 : భూ భారతి రెవెన్యూ సదస్సులతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమవుతాయని ఆర్డీవో రమణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ముల్కలపల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సదస్సులో దరఖాస్తు ఇవ్వలేనివారు ఈ నెల 20 వరకు తహసీల్దార్ కార్యాలయంలో అందించాలని సూచించారు. ఈ సదస్సులో 36 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ ఎండీ ఫరీదొద్దీన్, ఆర్ఐలు నజీర్, హకీం ఉన్నారు.

**ముగిసిన రెవెన్యూ సదస్సులు**

కట్టంగూర్, జూన్ 13 : భూ భారతి రెవెన్యూ సదస్సులు కట్టంగూర్ మండలంలో ముగిశాయి. శుక్రవారం ఈదులూరు, అయిటిపాముల గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. అయిటిపాముల, ఈదులూరులో ప్రభుత్వ భూములు, చెరువు, కుంటలు కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరారు. ఈదులూరులో 204, అయిటిపాములలో 243 దరఖాస్తులను స్వీకరించినట్లు డిప్యూటీ తాసీల్దార్ ఫ్రాంక్లిన్ ఆల్బట్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ కుమార్‌రెడ్డి, సిబ్బంది ప్రియదర్శిని, శ్రీనివాస్, రవి, బాలరాజు, భాగ్యలక్ష్మి, రఘు, సంతోష, స్వామి, అరవింద్ పాల్గొన్నారు.

# చిన్నారులకు అక్షరాభ్యాసం



అంగన్‌వాడీలో ఎగ్ బిర్యానీ తింటున్న విద్యార్థులు

చిట్యాల, జూన్ 13 : మండలంలోని వట్టిమర్తి, గుండ్రాంపల్లి గ్రామాలలో శుక్రవారం అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునిత విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు, గర్భిణులకు, బాలింతలకు ఎగ్ బిర్యానీ వడ్డించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నర్ర వినోదమోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పరమేష్, టీచర్లు జానకి, సరస్వతీ, అంగన్వాడీ టీచర్స్ ఇందిర, అరుణ పాల్గొన్నారు. గుండ్రాంపల్లిలో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం హేమలత, అంగన్‌వాడీ టీచర్స్ లక్ష్మమ్మ, జంగమ్మ, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

**చిన్నారులను అంగన్‌వాడీకి పంపించాలి**

హాలియా, జూన్ 13: మూడు ఏండ్ల వయసు పిల్లలను అంగన్‌వాడీలకు పంపించాలని సీడీపీవో ఉదయ్ శ్రీ కోరారు. అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొట్టాల చల్మారెడ్డిగూడెం గ్రామంలో పోషణ్‌వాటిక కార్యక్రమం నిర్వహించారు. ఆవరణలో ఆమె మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో చదువు చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మి, ఆంజనేయులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సరిత, అంగన్‌వాడీ టీచర్లు శ్రీదేవి, నిర్మల పాల్గొన్నారు.

**వెల్మకన్నె అంగన్‌వాడీ కేంద్రంలో..**

గట్టుప్పల్, జూన్ 13: 30 నెలలు నిండిన పిల్లలందరినీ అంగన్వాడీల్లో చేర్పించాలని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి అన్నారు. శుక్రవారం వెల్మకన్నెలోని 1, 2 అంగన్వాడీ కేంద్రాల్లో అమ్మ మాట–అంగన్వాడీ బాటలో భాగంగా పోషణ్ వాటికలో కిచెన్ గార్డెన్ నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. మునుగోడు సీడీపీవో లావణ్య కుమారి, ఏసీడీపీవో వెంకటమ్మ, సూపర్‌వైజర్ శివేశ, హెచ్‌ఎం సుభాశ్, మహేశ్, వీవోఏ స్వరాజ్యం, రిజ్వాన, వీవో అధ్యక్షురాలు మీరాబీ, అంగన్వాడీ టీచర్స్ వనజ, సంతోశ, ఎల్లప్ప, మహేశ్ పాల్గొన్నారు.

## రైలు కింద పడి ఆటోడ్రైవర్ ఆత్మహత్య

నల్లగొండ సిటీ, జూన్ 13 : రైలు కింద పడి ఆటో డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని కేశరాజుపల్లి సమీపంలోని రైల్వేట్రాక్‌పై శుక్రవారం చోటుచేసుకున్నది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం ముప్పారం గ్రామానికి చెందిన గోశెట్టి నిషాంత్(30)ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. నాలుగేండ్ల క్రితం హైదరాబాద్‌లోని మీర్‌పేటలో ఆటో నడుపుతున్న సమయంలో ఓ హిజ్రాతో పరిచయం ఏర్పడి వివాహం చేసుకున్నాడు. అనంతరం ఇరువురు కలిసి గ్రామానికి రాగా, నిషాంత్ తల్లిదండ్రులు ఒప్పుకోకపోవడంతో హిజ్రా, నిషాంత్ మధ్య ఘర్షణ జరిగింది. దీంతో హిజ్రా మీర్‌పేటకు వెళ్లి ఆత్మహత్య చేసుకున్నది. అయితే, ఈ కేసును ఇటీవలే కొట్టేసినట్లు బంధువులు తెలిపారు.

**వారం క్రితం నిశాంత్ అదృశ్యం**

కాగా, వారం క్రితం నిశాంత్ ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయాడని, తమ కుమారుడు కనిపించడం లేదని మృతుడి తల్లిదండ్రులు గురువారం నల్లగొండ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన మరునాడే ఇలా ఆత్మహత్య చేసుకోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. హిజ్రాతో పెళ్లి వ్యవహారమే కారణమై ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, మృతుడు రెండేండ్ల క్రితమే తన మేన మరదలిని వివాహం చేసుకున్నాడని, వారికి ఏడాది వయసు ఉన్న బాబు ఉన్నట్లు తెలిసింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతికి గల కారణాలు తెలుసుకునే ప్రయత్నంలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## నేడు జాతీయ లోక్ అదాలత్

రామగిరి, జూన్ 13: జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల ఆవరణలో ఈ నెల 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు తెలిపారు. కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు.

## ఘనంగా కుట్టు మిషన్ దినోత్సవం

చందంపేట(దేవరకొండ), జూన్ 13 : బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ కుట్టు మిషన్ దినోత్సవాన్ని దేవరకొండ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. టైలరింగ్ వృత్తిలో కొనసాగుతున్న పలువురిని సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, ఎన్ వీటి, వీరయ్య, విజయలక్ష్మి, వెంకటేశ్, గణేశ్, సురేశ్, పానుగంటి సురేశ్, లక్ష్మన్, చంద్రమౌళి, లావుడ్య భాషానాయక్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు చైన్‌స్నాచర్ల అరెస్టు

చౌటుప్పల్‌రూరల్, జూన్13: చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామ పరిధిలో చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డ దొంగల ముఠాకు చెందిన ఇద్దరిని శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. మరోకరు పరారీలో ఉన్నాడు. పోలీసుల కథనం ప్రకారం... నల్లగొండ జిల్లా చందాపేట మండలం జంగాతండాకు చెందిన రమావత్‌రాము(20), నేనావత్ గోపాల్(30)లు హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. ఈ నెల 8న రంగారెడ్డి జిల్లా బాటసింగారం గ్రామం సిగరేణి కాలనీకి చెందిన ఉపేంద్రమ్మ(61) సూర్యాపేటకు వెళ్లడానికి జాతీయ రహదారిపై నిల్చున్నారు. చౌటుప్పల్ వైపు వెళ్తున్న చైన్‌స్నాచర్లు ఆమెను ఆటోలో ఎక్కించుకున్నారు. ఆటో కొయ్యలగూడెం గ్రామం వద్దకు రాగానే రోడ్డు పక్కకు ఆటో తీసుకెళ్లి ఆమె మెడలో ఉన్న 2.5 తులాల బంగారు గోలుసును లాక్కొని పారిపోయారు. రెండు రోజుల క్రితం ఉపేంద్రమ్మ చౌటుప్పల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శుక్రవారం చౌటుప్పల్ బస్టాండ్ వద్ద నిందుతులను రిమాండ్‌కు తరలించామని, మరో నిందితుడి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

## రెండు ట్రాక్టర్లు ఢీ..వ్యక్తికి గాయాలు

వేములపల్లి, జూన్ 13: రెండు ట్రాక్టర్లు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం వేములపల్లి మండలంలోని మొల్కపట్నం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... రావులపెంట నుంచి మిర్యాలగూడ వైపు ఇసుక లోడ్‌తో అతివేగంగా వెళ్తున్న ట్రాక్టర్, కారును తప్పించబోయి మిర్యాలగూడ నుంచి రావులపెంట వైపు ఇసుకను అన్‌లోడ్ చేసి వెళ్తున్న ట్రాక్టర్‌ను పక్క నుంచి మొల్కపట్నం శివారు వద్ద ఢీకొట్టింది. ఇసుక లోడ్‌తో ఉన్న ట్రాక్టర్ బోల్తా కొట్టడంతో డ్రైవర్ చంటికి తీవ్ర గాయాలయ్యాయి. రెండు ట్రాక్టర్లు రావులపెంట గ్రామానికి చెందినవే. 108 సహాయంతో చంటిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేసి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

నల్లగొండ, జూన్ 13: ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పెన్షన్‌తో పాటు ఇంటి స్థలం అందించాలని కోరుతూ శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠికి ఉద్యమకారులు వినతిపత్రం అందజేశారు. టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు పన్నాల గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం, ఉచిత బస్సు సౌకర్యం, గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో తోట నర్సింహాచారి, ఇందూరు సాగర్, నాగేశ్వర్ రావు, వంటెపాక యాదగిరి, వెంకటేశం, యాదగిరి, క్రాంతి కుమార్, వీరా నాయక్ పాల్గొన్నారు.


## రక్తదాన శిబిరం

నల్గొండ విద్యావిభాగం రామగిరి జూన్ 13: మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ చైర్ పర్సన్ డాక్టర్ ప్రేమ్ సాగర్ అధ్యక్షతన శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ హాజరయ్యారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రేమ్‌సాగర్, ప్రొఫెసర్ అల్వాల రవి, ఎన్ఎస్ఎస్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి పసుపుల, రూప, తిరుమల, సత్తిరెడ్డి, మాధురి పాల్గొన్నారు.

## టీచర్ల సర్దుబాటుకు కసరత్తు

రామగిరి, జూన్ 13: జిల్లా విద్యాశాఖ టీచర్ల సర్దుబాటు ప్రక్రియ చేపట్టింది. వాస్తవానికి శుక్రవారం పూర్తి కావాల్సి ఉండగా ఉత్తర్వుల మార్పులతో ఆలస్యమవుతోందని డీఈవో భిక్షపతి వెల్లడించారు. ఆయా పాఠశాలల్లో సర్దుబాటు చేసిన అంశాలపై ఈ నెల 16న స్పష్టత ఇస్తామని వెల్లడించారు. ప్రస్తుతానికి సర్దుబాటు ప్రక్రియ నిలిపివేయాలనే మెజార్జీ ఉపాధ్యాయ సంఘాల డిమాండ్‌ను ఏ మాత్రం విద్యాశాఖ పరిగణలోకి తీసుకోలేదని తెలుస్తోంది.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న సుఖేందర్‌రెడ్డి

చిట్యాల,జూన్ 13 : మంజూరైన సీంఆర్‌ఎఫ్ చెక్కులను శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి శుక్రవారం చిట్యాలలో లబ్ధిదారులకు అందజేశారు. మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన ఎండీ జహంగీర్‌కు రూ.60 వేలు, పంతంగి నిర్మలకు రూ.36,500, సుంకరి చొక్కయ్యకు రూ.12 వేలు మంజూరయ్యాయి. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, చెరుకు సైదులు, పోలగోని స్వామి, పట్ల జనార్దన్, జనపాల శ్రీను, పాకాల దినేశ్, కురుపటి లింగయ్య, మర్రి రమేశ్ పాల్గొన్నారు.

## క్షయవ్యాధి స్క్రీనింగ్ పరీక్షలు పెంచాలి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అమిత్

నల్లగొండ, జూన్ 13: క్షయవ్యాధి స్క్రీనింగ్ పరీక్షలు పెంచాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అమిత్ నారాయణ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా టీబీ ఫోరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2026 నాటికి జిల్లాలో టీబీ వ్యాధి లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.1000ని టీబీ వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో క్షయ వ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డిప్యూటీ డీఎంహెచ్‌వో వేణుగోపాల్‌రెడ్డి, ఆర్డీవో అశోక్ రెడ్డి, ఇన్‌చార్జి జెడ్పీ సీఈవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్యం అందించాలి

వేములపల్లి, జూన్ 13: రోగులకు వైద్యులు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి ఔషధాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రవి, పీవో డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి, వైద్యులు వేణుగోపాల్, అరుందతి, సిబ్బంది ఉన్నారు.

## ఆర్టీఐ కమిషనర్లుగా బీసీలకు అవకాశం కల్పించాలి

మిర్యాలగూడ, జూన్ 13: ఆర్టీఐ కమిషనర్లలో బీసీలకు అవకాశం కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఆర్టీఐ కమిషనర్లలో ఒక్క బీసీ లేకపోవడం బాధాకరమన్నారు.

## 'ఎమ్మెల్యే పదవికి మందుల సామేల్ రాజీనామా చేయాలి'

శాలిగౌరారం, జూన్ 13: ప్రజాపాలన పేరుతో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పైసలు వసూలుకు పాల్పడుతున్నారని, వెంటనే ఆయన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు మహేశ్వరం వెంకన్న శుక్రవారం డిమాండ్ చేశారు. డబ్బులు ఇవ్వాలని లిక్కర్ వ్యాపారులను డిమాండ్ చేస్తూ అడ్డంగా దొరికిన ఎమ్మెల్యే తన ఉనికిని కాపాడుకునేందుకు ఇతరులపై విమర్శలు చేయడం సబబుకాదన్నారు. ప్రశ్నించిన వారిపై కేసులు భనాయించడం మానుకోవాలన్నారు. ఎమ్మెల్యే ఆగడాలు ఆపాలని డిమాండ్ చేశారు.

## తాటిచెట్టు కూలి గీతకార్మికుడికి గాయాలు

నకిరేకల్, జూన్ 13 : మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన కొప్పు పెద్ద శ్రీను శుక్రవారం తాటిచెట్టు ఎక్కుతున్న సమయంలో అకస్మాత్తుగా కూలిపోయింది. దీంతో శ్రీను పొలం ఒడ్డుపై తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. వెంటనే అతన్ని నకిరేకల్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి మిషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు.

## ఎల్లలుదాటిన ఎంజీయూ ఖ్యాతి



రామగిరి, జూన్ 13: వియత్నాంలోని టాన్‌డక్ థాంగ్ యూనివర్సిటీ, హో చీ మిన్హ్ సిటీ, వియత్నాం సిటిలో ఈ నెల 12, 13న జరిగిన అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లో నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు ఫిజికల్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం 'ఫిజికల్ ఫ్యాక్టర్స్ ఇన్‌ఫ్ల్యూయెన్సింగ్ పెర్ఫామెన్స్, ఏకేస్ స్టడీ ఆఫ్ స్పోర్ట్స్ పర్సన్స్ ఎట్ మహాత్మాగాంధీ యూనివర్సిటీ, నల్లగొండ, తెలంగాణ, ఇండియా' అనే అశంపై మాట్లాడి ప్రశంసలు అందుకున్నారు.